RNI No.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం..... దేశ ప్రజల భద్రత ముఖ్యం..... మతం కాదు... సంపుటి : 02 సంచిక:211 వెల: 4/-

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్


Dr. RAHUL KUMAR 9989834020

K. Naveen Kumar 94406 53413

శనివారం 02 ఆగస్టు 2025 SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, WARANGAL, VIJAYWADA, TIRUPATI, http://hyderabadpulsenews.com పేజీలు 04

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన



ANNEXURE-I

Election to the Office of the Vice-President of India, 2025 (17th Vice-Presidential Election)

| | | |
|---|---|---|
| (i) | Issue of Election Commission's notification calling the election | 07 August, 2025 (Thursday) |
| (ii) | Last date for making nominations | 21 August, 2025 (Thursday) |
| (iii) | Date for the Scrutiny of nominations | 22 August, 2025 (Friday) |
| (iv) | Last date for the withdrawal of candidatures | 25 August, 2025 (Monday) |
| (v) | Date on which a poll shall, if necessary, be taken | 09 September, 2025 (Tuesday) |
| (vi) | Hours of poll | 10.00 AM to 05.00 PM |
| (vii) | Date on which counting, if required, shall be taken | 09 September, 2025 (Tuesday) |

**న్యూఢిల్లీ,ఆగస్టు1** :హైదరాబాద్ పల్స్

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు– వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి

మిగతా 2వ పేజిలో..

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

ఆద్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు 2

## సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్ర భాగం

- అధికారంలో ఉన్నవారిని దింపడంలోనూ ముందుంటారు
- వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ మీడియా పేరుతో అరాచకాలు
- నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు1** :హైదరాబాద్ పల్స్

ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను

## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం



**నల్లగొండ, ఆగస్టు1** :హైదరాబాద్ పల్స్

నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అ÷-కితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ

మిగతా 2వ పేజిలో..

## హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

- రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం
- త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు
- 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి
- దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే
- గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు



**కడప, ఆగస్టు1** :హైదరాబాద్ పల్స్

హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు

మిగతా 2వ పేజిలో..

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

- ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, ఆగస్టు1** : (హైదరాబాద్ పల్స్

రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ

మిగతా 2వ పేజిలో..

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాశారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, ఆగస్టు1** : హైదరాబాద్ పల్స్

సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగా హన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై



మిగతా 2వ పేజిలో..

## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

### ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు1** : జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు– స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్ కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్

మిగతా 2వ పేజిలో..

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

**మొదటిపేజీ తరువాయి..** జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

**ఆధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు**

**తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు**

**పాదయాత్రలో బిఆర్ఎస్‌పైఘాటు విమర్శలు**


**వికారాబాద్, ఆగస్ట్1** బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.
బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## పుట్టినరోజు సందర్భంగా కాలభైరవ దర్శించుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్

- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ కురుమల సత్యనారాయణ
- ఎమ్మెల్యేకు కేక్ తినిపించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ ఛైర్మన్
- ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బయాద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత
- కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు
- విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్,మాజీ మున్సిపల్ ఛైర్మన్
- ఎల్లారెడ్డి డివిజన్ లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు



నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01 : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ను శుక్రవారం కామారెడ్డి లోని ఎమ్మెల్యే నివాసం లో కలిసిన ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కుడుముల సత్యనారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మదన్ మోహన్ రావుకు ఏఎంసీ ఛైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి తో కలిసి శాలువాతో సత్కరించి.పుష్పగుచ్ఛం అందజేసి.కేక్ కట్ చేసి తినిపించారు.అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతు ప్రజల కోసం ప్రజాసేవ చేస్తూ ముందుకు సాగుతున్న ఎల్లారెడ్డి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మదన్మోహన్రావు అని కొనియాడారు.ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.భగవంతుడి దయతో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామెల్ మాజీ సొసైటీ ఛైర్మన్ బోండ్ల సాయిలు,మాజీ ఏఎంసీ ఛైర్మన్ కృష్ణ గౌడ్,తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్ర భాగం

**మొదటిపేజీ తరువాయి..** వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు-కుంటు-న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళ్లు. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు- , వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు- మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**మొదటిపేజీ తరువాయి..** ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది.
ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువులమరమ్మతులు

**మొదటిపేజీ తరువాయి..** పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷-మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

**మొదటిపేజీ తరువాయి..** వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని
హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కోట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.
అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

**మొదటిపేజీ తరువాయి..** చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.


హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక




# రాజాపేట మండలంలో రైతులను ముప్పు తిప్పలు పెడుతున్న రెవెన్యూ అధికారులు

- ఒంటరి మహిళ అని చూడకుండా నెలల తరబడి ఆఫీసు చుట్టూ తిప్పుకుంటున్న అధికారులు
- రెపు కడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కూడా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసుగు చెందిన బాధిత మహిళ
- కనీసం ఓ మహిళని కూడా గౌరవం ఇవ్వని రెవెన్యూ అధికారులు
- జిల్లా కలెక్టర్ ను వేడుకున్న మహిళ

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01 (యాదాద్రి భువనగిరి ప్రతినిధి): రాజాపేట మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కొండూరు రమేష్ గత ఏడాది మరణించగా అతని పేరు పైన ఉన్నటువంటి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమి, కొత్త పాస్ బుక్ కలదు. తన భార్య అయినటువంటి. మంజుల ఫౌతి చేసుకొనుటకు జూన్ 26న భూ భారతి ఆన్లైన్లో డబ్బులు చెల్లించి, స్లాట్ బుక్ చేసుకున్నారు. జూన్ 28న తమ ముగ్గురు కుమార్తెలను తో కలిపి, రెవిన్యూ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ నరసింహులు కు దరఖాస్తు అందజేయగా వారు పంచనామ నిర్వహించారు. అట్టి స్లాట్ బుకింగ్ నంబర్ 2500303170 లో సర్వే నెంబర్లు 58 అ/1లో - 37 గుంటల, 67 ఇ,లో 02 గుంటల ముప్పావు, భూమి కలదు. ఏఆర్ఐ నరసింహులు సుమారు 20 రోజుల సమయం సమయం పడుతుంది మీరు వెళ్లిపోండి అని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి రెవెన్యూ సదస్సులలో సోమారం గ్రామంలో నాలుగో తారీఖున 57 సర్వేనెంబర్ లో 15 గుంటల భూమి రావాలని దరఖాస్తు చేసాము దానికి సంబంధించిన పాస్ బుక్ ఇతర ఆధారాలను సదస్సులో దరఖాస్తుతో సమర్పించాము. కొద్దిరోజుల సమయానికి భూమి ఎంక్వయిరీ కి వచ్చి ఈ 15 గుంటలకి సంబంధించిన దరఖాస్తులు కలెక్టర్ కి పంపబడుతుందని తెలిపారు. అలా





రోజులు గడిచిన తర్వాత జూన్ 26 ఉదయం సమయంలో ఇంటికి వచ్చి నేను ఫౌతి దరఖాస్తు పెట్టుకున్నటువంటి స్లాట్ బుకింగ్ కాగితాలతో పాటు తాను పంచనామ నిర్వహించినటువంటి కాగితాలను తిరిగి మా ఇంటి వద్ద ఇచ్చి వెళ్లారు. ఇట్టి విషయమై గ్రామస్తుని సలహా కొరకు సంప్రదించగా ఈ ఫైలు పూర్తికాలేదు అని వారు తెలిపారు. నేను అనగా మంజుల విషయమై ఏఆర్ఐ నరసింహులుకి ఫోన్ చేసి విషయం తెలుసుకుందామని అడగగా వారు మీ సేవ సెంటర్ కు వెళ్లి చలానా కట్టాలి వేలిముద్ర వెయ్యాలి కానీ ఫైలు ఆన్లైన్ చేసి ఓటీపీ ద్వారా పూర్తయిందని మేము తెలిపాము. అయితే వెంటనే మీరు తహసిల్దార్ కార్యాలయంలోని సబ్ రిజిస్టర్ లో ఫొటోస్ దిగి ఆన్లైన్ చేసుకొని పేపర్ తీసుకోవాలని మీరు వెంటనే వెళ్లాలని చెప్పారు. ఏ ఆర్ఐ చెప్పిన సమయానికి వెళ్లగా అక్కడ ఉన్న భూ భారతి ఆపరేటర్ ఇది ఫైల్ ఇంకా పూర్తి కాలేదు దీనికి సంబంధించిన చెక్ లిస్ట్ ఏఆర్ఐ తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయంకు పంపలేదని తెలుపగా నేను చాలా మనోవేదనకు గురయ్యాను. నన్ను ఇలా ఆఫీస్ లో చుట్టు ఎందుకిలా తిప్పుతున్నారని. ఏమీ తెలియని వాళ్ళని ఇలా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆఫీస్ లో కంప్లీట్ అయింది అన్నారు. ఆఫీస్ కి వెళ్లి కంప్యూటర్లో తెలుసుకోగా ఇంకా పెండింగ్లోనే ఉందని అక్కడ ఉన్నటువంటి ఆపరేటర్ తెలిపారు. ఇలా ఏమి తెలియని వాళ్ళని తిప్పడం మంచిది కాదు సార్ అని నా భర్త చనిపోయి నా బాధలో నేను ఉంటే ఇలా ఆఫీసు చుట్టూ రెండు నెలలుగా తిప్పడం సరి కాదన్నారు. జిల్లా కలెక్టర్ ఇతనిపై తక్షణమే కఠినంగా చర్యలు తీసుకొవాలని, నాకు న్యాయం చేయాలని మంజుల కోరారు.

## ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ నిధుల కోసం వివరాలు సమర్పించాలి

- జహీరాబాద్ బిజెపి నేత అప్పం శ్రావణ్ కుమార్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01 (జహీరాబాద్ ప్రతినిధి):**



కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్ డెవలప్మెంట్ కోసం కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తోందని బిజెపి నేత అప్పం శ్రావణ్ కుమార్ అన్నారు. వాటిని సకాలంలో పొంది సద్వినియోగం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయమై శుక్రవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ - నాగపూర్ ఇండస్ట్రీయల్ కారిడార్ లో భాగంగా జహీరాబాద్ లో ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ నిర్మిస్తున్నారని తెలిపారు. అయితే దానికి కావాల్సిన భూ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ ఇండస్ట్రీయల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు అందించాల్సి ఉందన్నారు. కేటాయించిన భూముల వివరాలు, ఖస్రా నెంబర్లు, మ్యాప్ లను అందజేస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ఈక్విటీ క్రింద రూ.596 కోట్లు, రుణం క్రింద రూ.655 కోట్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర వాణిజ్య శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు బదులుగా తెలిపారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించేందుకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో జహీరాబాద్ యువత, నిరుద్యోగులకు మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనలో మదర్ డైరీ పాడి రైతులు పరేషాన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01:(యాదాద్రి భువనగిరి ప్రతినిధి)**

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో మదర్ డైరీ చైర్మన్ ఒగ్గు బిక్షపతి అధ్యక్షతన పాడి రైతులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు పాడి రైతులు రెక్క ఆడితేనే ముద్ద నోటిలోకి వెళుతుంది రైతులు గత ఆరు బిల్లులు నిండిన పాల బిల్లు పంపకపోవడం మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి కి పాడి రైతుల ఉసురు తగులుతదని పాడి రైతులను ఇలాగే ఇబ్బంది పెడితే రేపు మదర్ డైరీ మూతపడుతుందని వాపోయారు బిల్లులు రాకుండా పాడి రైతులు ఇబ్బంది పాలు అవుతుంటే చైర్మన్ మాత్రం తీర్థయాత్రలు మరియు లక్ష 50 వేల ఫోను కొనుగోలు చేసి స్వేచ్ఛగా మదర్ డైరీ నిధులను ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. గత చైర్మన్ శ్రీకర్ రెడ్డి, గంగుల కృష్ణ రెడ్డి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వద్దకు వెళ్లి పాడి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని గొడవపడి రైతుల అందరి పక్షాన కేసీఆర్ దగ్గరికి వెళ్లి ఒప్పించి మెప్పించి పాడి రైతుల కోసం లీటర్ కు మూడు రూపాయలు ధర పెంచారని అన్నారు. ప్రస్తుతం చైర్మన్ మరియు కొంతమంది డైరెక్టర్లు బర్రె దూడ, ఆవు దూడ లేకుండా పాడి పరిశ్రమ మీద అవగాహన లేకుండా డైరీ నిధులను దుర్వినియోగాపరచడానికే పదవులోకి వచ్చారు తప్ప పాడి రైతుల కష్ట తీర్చడానికి రాలేదు అని అన్నారు. అదే విధంగా అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గతంలో మదర్ డైరీ ని రెడ్డి సంఘం అని పేరు మార్చుకోమని ఎద్దేవా చేసేవారు. కానీ మీరు ఇప్పుడు అదే బాటలో నడుస్తున్నారు మేము కోరేది ప్రస్తుత చైర్మన్ ను తొలగించి తక్షణమే రైతులపై అవగాహన ఉన్న కల్లెపల్లి శ్రీశైలం ని నియమించి ఉంటే బాగుండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు నిమ్మల నాగరాజు, కర్రే పెద్దోళ్ల ఐలయ్య, మన్నెపు శ్రీనివాస్ రెడ్డి, పుచ్చుల నాగరాజు, పుచ్చుల బాబు ఒగ్గు మల్లేష్, మాజీ చైర్మన్ శిఖ నరసింహులు, మాజీ వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐకి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం

సన్మానించిన వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు సింగారం రమేష్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01:(యాదాద్రి భువనగిరి ప్రతినిధి):**

యాదాద్రి జిల్లా గుండాల మండల నూతన ఎస్ఐ గా యం. తేజంరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మండలంలో పనిచేసిన ఎస్ఐ సైదులు హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్కు బదిలీ పై వెళ్ళారు. నూతనంగా బాద్యతలు చేపట్టిన తేజం రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు శాంతిభద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని అన్నారు. మండలంలో అక్రమ మద్యం, గంజాయి, మాథకద్ర వ్యాల వినియోగంపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, అక్రమ ఇసుక తరలించే వారిపై చర్యలు ఉంటాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైన చర్యలు తీసుకుంటానని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య వెంకటేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు


## పాముకుంటలో డ్రైనేజీ అస్తవ్యస్త పరిస్థితిని సరిచేయాలంటూ వినతి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01 (యాదాద్రి భువనగిరి ప్రతినిధి):**

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ గత నాలుగు నెలలుగా సరిగా లేక, వీధిలైట్లు గత కొన్ని రోజులుగా రాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని చర్యలు తీసుకోవాలంటే శుక్రవారం కార్యదర్శి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. రెండు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాముకుంట గ్రామ పంచాయితీ కార్యదర్శికి బిజెపి రాజపేట మండల బీసీ మోర్చా అధ్యక్షులు కాకల్ల నవీన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.

## గొర్రె కాపర్లకు సంబంధించిన భూమిని అమ్ముకున్న అధ్యక్షుడు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01:(యాదాద్రి భువనగిరి ప్రతినిధి):**

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గొర్రెల మేకల జీవాలకు నీలి నాలుక మూతి వాపు టీకా బ్లా టాంగ్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ప్రభుత్వ పశు వైద్య అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పలు గ్రామాలలోకి వెళ్లి పరిశీలించడం జరిగింది. అలాగే మా గ్రామానికి కూడా సంధర్శించలని నాలుగు ఐదు గ్రామాలకు మల్లాపురం పశు వైద్యశాల కేంద్రంగా ఉంది. మా గొర్రెల మేకల పెంపకదారుల సంగం అధ్యక్షులు మరణించి 7 సంవత్సరాలు గడిచిపోయింది. అప్పటినుంచి వైద్యశాల డాక్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. మాకు సమస్యలు వస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి చెప్పే నాధుడే లేకపోయాడు గత ప్రభుత్వాలు మా సొసైటీ గొర్రెల మేకల పెంపక దారుల సంఘం కు 4 ఎకరాల భూమి కొనుగోలు చేసుకుని గొర్రెల దొడ్డులకు మరియు మేతకు ఉపయోగించుకోవాల్సిందిగా అనాటి ప్రభుత్వాలు ఇస్తే, అప్పటి అధ్యక్షులు అట్టి భూమిని అమ్ముకొని స్కాం చేశాడు. అట్టి భూమిని మీరు దర్యాప్తు చేసి మా గొర్రె కాపర్లకు అప్పగించవలసిందిగా మేం డిమాండ్ చేస్తా ఉన్నాం. మరియు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపర్లకు పెన్షన్ మరియు అన్ని కుల సంఘాలు ఇచ్చినాట్టేమా గొర్రెల కాపరులకు గుర్తింపు కార్డు మరియు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కల్పించవలసిందిగా కోరుచున్నాము. పలు సమస్యలు మీరు మా గ్రామానికి వస్తే మా గొర్రె కాపరులం మీ దృష్టికి తీసుకు వస్తామని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కర్రె చంద్రశేఖర్, మోటే శేఖర్, కర్రె మధుపండు మోటె అంజయ్య, కర్రే రాములు, జట్ట వెంకటయ్య కర్రె బిక్షపతి, మోటే శ్రీశైలం, కర్రె బీరప్ప, కర్రె రాజశేఖర్, కర్రె పుల్లోల సిద్దులు, మోటే వెంకటయ్య, గుల్లేని మల్లయ్య, కర్రే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01:(యాదాద్రి భువనగిరి ప్రతినిధి):**

ఆత్మకూరు మండలంలో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు. యాట పోతూ పట్టుబట్టలను లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆత్మకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో వేముల అరుణ ఉపేందర్ యొక్క ఇందిరమ్మ ఇళ్లను గృహ ప్రవేశం చేసి వారికి పట్టు బట్టలు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం యాట పోతును అందజేశారు. గృహప్రవేశం చేసి ప్రత్యేక పూజా నిర్వహించారు. ఆ తర్వాత ఇల్లును సందర్శించి వంటగదిలో పాలు పొంగించారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్నిఏళ్లుగా ఇల్లు కట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రావడంతో చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీర్ల ఐలయ్య కి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## కోనసముందర్‌లో సిటిలైట్లు పెడుతున్న విద్యుత్ సిబ్బంది



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01 (బాల్కొండ):**

శుక్రవారం నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలం కోన సముందర్ గ్రామంలో గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో సిటిలైట్లు చెడిపోవడం తో నూతన సిటీలైట్లు పెట్టేందుకు ఈరోజు చర్యలు తీసుకున్నారు. గ్రామ రహదారులలో ముఖ్య కూడాళ్ళ వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువలన రాత్రి సమయంలో వెలుగు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు ఇది ఎంతో ఊరట నిచ్చే విషయం కలిగిస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ తులసి దాస్, విద్యుత్ సిబ్బంది కురుమ రాజేందర్ బుక శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది లాడే రవి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# భౌతిక శాస్త్రంలో డాక్టర్ పి. ఉషకు పీ.హెచ్.డీ



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01 :**

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని పి.ఉష డాక్టరేట్ కు అర్హత సాధించారు. మెరుగైన గ్యాస్ సెన్సింగ్ అప్లికేషన్ల కోసం డోప్డ్ టిన్ ఆక్సైడ్ మెటీరియల్స్ అభివృద్ధి, లక్షణం అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రమేష్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అమ్మోనియా గుర్తింపుపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ డోప్డ్ టిన్ ఆక్సైడ్ సన్నని ఫిల్మ్ ల సంశ్లేషణ, క్యారెక్టరైజేషన్, గ్యాస్-సెన్సింగ్ పనితీరుపై డాక్టర్ ఉష దృష్టి సారించినట్టు తెలియజేశారు. కాడ్మియం (సీడీ), మాంగనీస్ ( ఎం ఎన్ ), జింక్ ( జెడ్ ఎన్ ) వంటి మూలకాలతో డోపింగ్ చేయడం వల్ల టిన్ ఆక్సైడ్ సన్నని ఫిల్మ్ ల గ్యాస్-సెన్సింగ్ సామర్థ్యం గణనీయంగా పెరిగిందని, వాటిని వాస్తవ-ప్రపంచ సెన్సింగ్ అప్లికేషన్లకు ఆశాజనక వనరులుగా ఈ అధ్యయనం వెల్లడించిందన్నారు. సెన్సార్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, గీతం పరిశోధనా నైపుణ్యాన్ని బలోపేతం చేయడాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- నూతన ఆసుపత్రిని ప్రారంభించిన సూర్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏటూరు నాగారం, ఆగస్టు 01:**

ఏటూరునాగారం మండల కేంద్రంలో నూతన సూర్య హాస్పిటల్ ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య. అనంతరం మాట్లాడుతూ గిరిజన గూడాలు తండాలు ఎక్కువగా నివసించే ప్రాంతంలో అనేక సౌకర్యాలకు వెనక బడి ఉన్నటువంటి ప్రాంతం అయిన ఏటూరునాగారం మండల కేంద్రంలో ఇలాంటి ఒక ఆధునికతతో ఆసుపత్రి ఏర్పాటుచేయటం ఆనందదాయకం అని ఇక్కడ ఉన్న పేద ప్రజలకు వెనక బడిన గూడాలకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు అఫ్సర్ పాషా, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, యూత్ జిల్లా కార్యదర్శి నేపాల్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, యూత్ టౌన్ ప్రెసి డెంట్ బండారి లక్కీ, మాజీ వార్డు సభ్యులు హనుమంతు, కిరణ్, సంపత్, తరుణ్, గణేష్, సాయి, ఉమ్మనేని రమేష్, రిజ్వాన్, ఎల్లేష్, రాకేష్, కళ్యాణ్, రమేష్, సాంభ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు పంటలకు సాగునీరు అందిస్తాం

- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**హైదరాబాద్ పల్స్ న్యూస్, గోవిందరావుపేట, ఆగస్టు 01:**

రాష్ట్రంలోని రైతుల కోసం సాగునీటి వనరుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభి వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సులోని నీటిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అన సూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణిలతో కలిసి పంట కాలువలకు నీళ్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రామప్ప నుండి లక్కవరం వరకు నీటి కాలువను ఏర్పాటు చేస్తామని దీని ద్వారా రైతులకు ఏడాదిలో రెండు పంటలకు నీరు అందించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. మన పూర్వీకులు, ముఖ్యంగా కాకతీయులు ఊరిని అభివృద్ధి చేసేందుకు చెరువులను తవ్వించి సాగునీరు తాగు నీరు అందించే వారు. వారి ఆచారాలను అనుసరించి గ్రామీ ణాభివృద్ధిని ఊహించుకోగలిగే ప్రణాళికలతో పని చేస్తున్నామని చెరువుల్లో నీరు ఉంటే ఊరు పచ్చగా మారుతుందనీ అదే స్ఫూర్తితో రైతులకు నీటి కొరత లేకుండా పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విఐపి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు రైల్వే స్టేషన్ గురించి అవగాహన సదస్సు

- స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ
- ఆధ్వర్యంలో సందర్శన




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01 (రంగారెడ్డి జిల్లా):**

కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామం లోని విఐపి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం నాడు రైల్వేస్టేషన్ల విషయమై అవగాహన సదస్సు నిర్వహించారు. షాద్ నగర్ లోని రైల్వే స్టేషన్‌కు 5 మరియు 6 తరగతి విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్ కృష్ణ తెలిపారు. ఈ సందర్శన విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందిస్తుందని మరియు రవాణా మరియు దేశ అభివృద్ధిలో రైల్వేల ప్రాముఖ్యతపై వారికి అవగాహనను కల్పించడం జరిగిందన్నారు. రవాణా సౌకర్యాలు మరియు రైల్వే స్టేషన్ ఎలా పనిచేస్తుందనే దానిపై విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా రైల్వే కార్యకలాపాలు మరియు సిబ్బంది పాత్రల గురించి మరియురైల్వే భద్రతా చర్యలు, ప్రయాణీకుల సౌకర్యాల పరిశీలనయాత్ర వివరాలు గురించి తెలిపారు. సందర్శన సమయంలో విద్యార్థులు వివిధ రకాల రైళ్లు (ప్రయాణీకులు మరియు సరుకు రవాణా) మరియు రైలు సూచికలు మరియు వేచి ఉండే గదులు, ప్లాట్‌ఫారమ్ లు, స్టేషన్ మాస్టర్లు, గార్డులు, టికెట్ ఎగ్జామినర్లు సహా రైల్వే సిబ్బంది యొక్క విధులను పూర్తిగా భౌతికంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పిఈటి టీచర్ రాజన్ మరియు స్టేషన్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

- కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**పాటన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01 :**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శిశుమందిర్ కాలనీలో జిహెచ్ఎంసి నిధులు 25 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పరిశీలించడం జరిగింది. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ కాంట్రాక్టరును ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి నిధులు 25లక్షలతో నిర్మిస్తున్న అంతర్గత డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే స్థానిక కాలనీవాసుల డ్రైనేజీ సమస్యలు తీరుతాయని అన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ములుగు, ఆగస్టు 01:**

ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో ని చిన్న గుంటూరు పల్లి లో, అన్నంపల్లి లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని ప్రతి ఇంటి నిర్మాణాన్ని నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అవసరమైన మౌలిక సదుపాయాలు (విద్యుత్, నీరు, రోడ్లు) అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, తగిన మార్గదర్శకాలను పాటిస్తేనే లక్ష్యాన్ని సకాలంలో చేరగలమని తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే లబ్ధిదారులు గృహప్రవేశం చేయగల పరిస్థితులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ పంచాయితి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులను అపహరించిన దొంగలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01 (నారాయణఖేడ్):**

నారాయణ ఖేడ్ మండలంలోని ఆకుల లింగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి తుకారాం కు చెందిన తన పాడి ఆవులు లేగలను రోజువారిగా తన పొలంలో గురువారం నాడు రాత్రి కి కట్టివేశాడు. అదే రాత్రి 2 గంటల సమయంలో ధుండగులు వచ్చి వాటికి మత్తు మందులు ఇచ్చి వాహనంలో ఎక్కించారు. ఈ విషయం రోడ్డున వెళ్లే ఇద్దరం వ్యక్తులు గమనించి పక్కన ఉన్న జుకల్ తాండాకు చెందిన గోవింద్ నాయక్ కు తెలిపారు. విషయం తెలుసుకున్న గోవింద్ నాయక్ ఉటాఉటిన అక్కడికి వెళ్లే అక్కడ రెండు పశువులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి. ఈ విషయం గ్రామంలోని పశుయాజమానికి తెలిపాడు, అతను వెళ్లి చూసే సరికి 2 ఆవులు లేవు ఉన్న రెండు జీవశవంల పడి ఉన్నాయి. ఎటు తోచని ఆయన గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్క రెడ్డి కి తెలియజేయడంతో అదే సమయ లో ఆయన వెళ్లి వాటికి చికిత్స చేశారు. ప్రస్తుతం వాటి పరిస్థితి మేరుగ్గావుంది. కానీ ప్రాణంతో పెంచుకున్న మా పాడి పశువులను దొంగిలించిన వారి ఆచూకీ కనుక్కోని, నిరు పేదలమైన మాకు న్యాయం చేయాలని రైతు తుకారాం నారాయణ ఖేడ్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తన ఆవెధవ వ్యక్తం చేస్తున్నారు.

# మృతుని కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన ఆర్థిక సాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01:(యాదాద్రి భువనగిరి ప్రతినిధి):**

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు దేవి నర్సింలు ఇటీవల మరణించగా శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించిన జెల్ల పరమేష్ యువసేన 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి మానసిక ధైర్యాన్ని జెల్ల పరమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01:(యాదాద్రి భువనగిరి ప్రతినిధి):**

యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి దీప్తి హెూటల్ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరారు. వారిలో మోతి తిరుపతి తో పాటు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. చేరిన వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు అభివృద్ధిని పనులను చూసి కాంగ్రెస్ లో చేరుతున్నారని అన్నారు.

# హస కొత్తూరు గ్రామంలో డ్రైడే కార్యక్రమం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01( బాల్కొండ):**

నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలం హస కొత్తూరు గ్రామంలో శుక్రవారం నాడు ఎంపీడీవో ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రాజ శ్రీనివాస్ చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ దోమల నివారణ దోమలకు గ్రామంలో డ్రైనేజీలపై బ్రీచింగ్ పౌడర్ పిచాకారి చేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ మరియు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఉండాలని డ్రైడే కార్యక్రమాన్ని గ్రామంలో చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్రామ పంచాయతీ కార్యదర్శి. మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editors Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం
02.08.2025


# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 01 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 51 మంది లబ్ధిదారులకు (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.30,67,000/- ముప్పై లక్షల అరవై ఏడు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు



అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధితుల కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్, ఇబ్రహీం, ఎల్లం నాయుడు, శ్రీధర్ రెడ్డి, రాంచందర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర రావు, వెంకట్ నాయక్, పూర్ణ, వెంకటేష్, శ్రీకాంత్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## జనహితం యాత్రలో పాల్గొన్న జహీరాబాద్ కాంగ్రెస్ నాయకులు

- డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ముల్తాని



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01 (జహీరాబాద్ ప్రతినిధి):** రాష్ట్ర ఎఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని అందోల్ నుండి జోగిపేట వరకు నిర్వహించిన కాంగ్రెస్ జన హిత పాదయాత్రలో భాగంగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి,రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ సెట్కార్, రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ తన్వీర్,జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ పి.రామలింగా రెడ్డి,జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి. ముల్తాని, జహీరాబాద్ మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, కోహిర్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మల్లన్న పాటిల్, జహీరాబాద్ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాజు నాయక్, కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, ఎస్సి సెల్ అధ్యక్షులు అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎక్కబాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి.ముల్తాని మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చెర వేయాలని ఎఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, నిర్ణయం తీసుకోవడం చరిత్రామిక నిర్ణయం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్టంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగరావేయడం ఏకైక లక్ష్యం అని ఆయన అన్నారు. కావున కాంగ్రెస్ నాయకులు అందరు ఏకం అయ్యి ఎన్నికలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ ఇంచార్జ్, లు ఎంపీ, ఎమ్మెల్యే లు అందుబాటులో ఉండాలని కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.

# ఫ్రైడే డ్రైడేను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టి డెంగ్యూని నివారిద్దాం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, ఆగస్టు01(హైదరాబాద్ పల్స్ న్యూస్):** ఫ్రైడే డ్రైడే ను ప్రజలు స్వచ్ఛందం గా చేపట్టి డెంగ్యూ ని నివారిద్దాంమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరం 3వ డివిజన్ బల్లేపల్లి రెయిన్‌బో నగర్ నందు ప్రజలకు దోమల వల్ల సంక్రమించే సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి డివిజన్ లో ఇళ్ళు, ఇళ్ళు తిరుగుతూ ఇంటిలోని పరిసరాలు, డ్రైయిన్, సైడ్ కాలువలు కలెక్టర్ పరిశీలించారు. డివిజన్ లలో మురుగు నీరు నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రే మందులను చల్లాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..... డెంగ్యూ వ్యాధి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడుతాయని అన్నారు. డెంగ్యూ దోమలు పగటి పూట కుడతాయి కాబట్టి జాగ్రతలు పాటించి సురక్షితంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు,



మున్సిపల్ సిబ్బంది సమన్వయం తో పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, కూలర్లు, కుండలు, పాత టైర్లు, సీసాలు, నిరుపయోగమైన గాబులు, వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, కొబ్బరినూనె చల్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, అవసరమైన చోట సైడ్ కాల్వలు నిర్మించాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అనిల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబు, అధికారులు, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 77 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

- రక్తదానం చేసే వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ..



**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగష్టు 01 :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఈ రోజు 77 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా రక్తదానం చేసిన వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె సంబంధిత, కొలెస్ట్రాల్,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని రక్తదానం చేయడానికి ఇప్పటికీ సమాజంలో కొంతమంది వెనకడుగు వేస్తున్నారని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ, టెక్నీషియన్ ప్రమోద్ లు పాల్గొనడం జరిగింది.

# ఏవన్ ఫిల్టర్ వాటర్, వాటర్ సర్వీసింగ్ సెంటర్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా, ఆగస్టు 01( హైదరాబాద్ పల్స్ న్యూస్):** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శివారు జాతీయ రహదారి వద్ద ఐ వీరబాబు, నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వన్ ఫిల్టర్ వాటర్, వాటర్ సర్వీసింగ్ సెంటర్ లను జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వసక్తితో పైకి రావాలని ఉద్దేశంతో వీరబాబు నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వన్ శుద్ధి చేసిన మంచినీరు పంపిణీ కేంద్రంతోపాటు వాటర్ సర్వీసింగ్ సెంటర్ ని కూడా పెట్టి తను జీవిస్తూనే మరికొందరికి జీవనోపాధి కల్పించడం చాలా అభినందించదగ్గ విషయమని వీరబాబు ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి పొందే విధంగా అడుగులు వేయాలని దానికి ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. వీరి నూతన వ్యాపారం దినదిన అభివృద్ధి చెంది మరి అంత ఉన్నత స్థితికి వెళ్లాలని దీవించారు. మరో అతిధి కందుల చిట్టిబాబు మాట్లాడుతూ తన కాళ్ళపై తాను



నిలబడాలని ఉద్దేశంతో చేస్తున్న ఈ యొక్క చిరు ప్రయత్నం విజయవంతమై పలువురికి ఉపాధి కల్పించే స్థాయికి వీరబాబు వెళ్లాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో రాగంపేట సొసైటీ చైర్మన్ కందుల కొండయ్య చౌదరి (బాబ్జి), రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మురారి ఉప సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, నీలాద్రి రావు పేట గ్రామ టిడిపి అధ్యక్షు కురుకూరి వీర వెంకట చౌదరి, కంటే సురేంద్ర, కందుల వినయ్, ఉండవల్లి వరప్రసాద్. మండపాక అప్పన్న దొర, పైడిమళ్ల సురేంద్ర, యం యోబు, లాజరస్, వెలిశెట్టి రాంబాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి గురైన రెండు సెల్ ఫోన్లను బాధితులకు అప్పజెప్పిన ఎస్సై




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01 (బాల్కొండ):** నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలంలోని ఇటీవల రెండు సెల్ ఫోన్లు దొంగతనానికి గురయ్యాయి. ఎస్సైజిఅనిల్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన రంగంలోకి దిగిన కమ్మర్పల్లి ఎస్సై అనిల్ రెడ్డి. మాట్లాడుతూ. దొంగతనానికి గురైన సెల్ ఫోన్ లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని దొంగతనానికి గురైన ఫోన్ల వివరాలను సి ఐ ఈ ఆర్ ఐ. పోస్టల్ ద్వారా గుర్తించవచ్చని అన్నారు. సెంట్రల్ ఎకల్మెంట్ ఐడెంటి రిజిస్టర్ సెంట్రల్ ఆధారంగా ఫోన్ల లొకేషన్ గుర్తించారు. వాటిని తిరిగి బాధితులకు అప్పగించామని తెలిపారు. బాధితులు ఎస్సై అనిల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 72 గంటల నిరాహార దీక్షకు ప్రభుత్వం కొర్రీలు

- అనుమతి ఇచ్చేందుకు నిరాకరిస్తున్న తెలంగాణ పోలీసులు
- ప్రభుత్వ వైఖరిపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం
- హైకోర్టును ఆశ్రయించి దీక్షకు అనుమతి కోరనున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01**

: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని స్పష్టీకరణ. ప్రభుత్వం అడ్డుకున్నా.ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని తేల్చిచెప్పిన



ఎమ్మెల్సీ కవిత బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఈనెల 4వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 7వ తేదీన ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దీక్షపై ప్రకటన చేసిన రోజే సెంట్రల్ జోన్ పోలీసులు అనుమతి కోరుతూ దరఖాస్తు అందజేసిన తెలంగాణ జాగృతి నాయకులు. అనుమతి పై నిర్ణయం ప్రకటిస్తామని శుక్రవారం సాయంత్రం వరకు సాగదీత. దీక్షకు అనుమతి ఇవ్వడానికి ఏవేవో సాకులు చెప్తోన్న పోలీసులు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత జిల్లా ఎస్.పి

- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు.
- ఆపరేషన్ ముస్కాన్- ద్వారా 126 మంది బాల కార్మికులకు విముక్తి.
- బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న 81 మంది పై కేసులు నమోదు.
- ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేసిన, వివిధ శాఖలకు చెందిన అధికారులను,
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01 (సంగారెడ్డి ప్రతినిధి)**
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అని, బాల కార్మికులకు విముక్తి కల్పించడానికి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలకార్మికులకు విముక్తి కల్పించి, పాఠశాలలకు పంపించడం జరుగుతుందని అన్నారు. గల నెల రోజులుగా అనగా జూలై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్- లో భాగంగా వివిధ శాఖలు పోలీసు శాఖ, చైల్డ్ లేబర్, సి.డబ్ల్యూ.సి, డి.సి.పి.యు. విద్యాశాఖ మరియు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ మొదలైన శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి, ఆపరేషన్ ముస్కాన్-%శ×% ను విజయవంతం చేయడం జరిగిందని, ఆపరేషన్ ముస్కాన్-%శ×% టీం ను జిల్లా ఎస్పీ అభినందించారు.
ఆపరేషన్ ముస్కాన్- లో భాగంగా ఈ సంవత్సరం మొత్తం 126 మంది బాల కార్మికులను రక్షించడం జరిగింది. వీరిలో 119-మంది బాలురు, 07-మంది బాలికలు ఉన్నారని, బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమానులపై 81 కేసులు నమోదు చేయడం జరిగిందని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నా, వెట్టిచాకిరికి గురి చేసినా, బలవంతంగా బిక్షాటన చేయించినా, పశువుల కాపరులుగా, కిరాణం దుకాణాలు, మెకానిక్ షాపులు, హెూటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లు ఇతర ప్రదేశాలలోనూ పని చేయించడం, చట్టరీత్యా నేరం, ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టరిత్య క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.
బాల కార్మికులు ఎవరైన కనిపించినట్లయితే చైల్డ్ లైన్ నెంబర్ 1098 లేదా డైల్ 100 కు గాని సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# జహీరాబాద్ నిమ్జ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు ఎస్.పి.వి, ఎన్ఐసిడిసి, టీఎస్ఐఐసి భాగస్వామ్యంలో అభివృద్ధి

- భూసేకరణ, మౌలిక వసతుల ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01 (సంగారెడ్డి ప్రతినిధి)**
: భూసేకరణను వేగవంతం చేసి పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జహీరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్) పరిధిలో భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం కల్లెక్టర క్యాంపు కార్యాలయము లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.డి. మధురి, ఎస్.డి.సి (ఎల్.ఏ) నిమ్జ్ కార్యాలయం తరఫున, జహీరాబాద్ ఆర్డిఓ పి.రామ్ రెడ్డి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ రథన్ రాథోడ్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజీ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టిజిఐఐసి (టి.ఎస్.ఐ.ఐసి), కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్.ఐ.సి.డి.సి (నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) సంయుక్తంగా నిర్వహించనున్న స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్.పి.వి), అనగా ప్రత్యేక ప్రయోజనం కొరకు భూమిని కేటాయించేందుకు సమీక్షించారు. ఈ సందర్భముగా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఉన్న ఎన్ఐసిడిసి కార్యాలయం ద్వారా పారిశ్రామిక కారిడార్‌ల అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ భాగస్వామిగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్ఐసిడిసి, రాష్ట్ర సంస్థ టిజిఐఐసి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. టిజిఐఐసి ఆధ్వర్యంలో అవసరమైన భూమిని ఎన్ఐసిడిసి కి అప్పగించిన, తర్వాత కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయనుందని తెలిపారు. పారిశ్రామిక కారిడార్ లో రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అనంతరం పరిశ్రమలకు భూముల ను లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2016 ప్రాంతంలో రెండు దశలుగా నిర్వహించిన భూసేకరణ ప్రక్రియలో మొదటి దశకు చెందిన ప్రాంతాన్ని ఎన్ఐసిడిసి అభివృద్ధి చేయనుందన్నారు. మొత్తం 12,635 ఎకరాల భూమిని ఝరాసంఘం, న్యాల్కల్ మండలాల్లోని 17 గ్రామాల్లో సేకరించాల్సి ఉండగా, ఇప్పటివరకు దాదాపు 6790 ఎకరాల భూసేకరణ పూర్తయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నిమ్జ్ డిటి ఆనంద్ కుమార్, కలెక్టరేట్ జి సెక్షన్ సూపర్డెంట్ రసియా బేగం తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా నెల రోజుల్లో 68 మంది బాలల గుర్తింపు ఎస్పీ రాజేష్ చంద్ర

- అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ ( ఎక్స్.ఐ- 2025 ) విజయవంతం
- జిల్లాలో 59 బాలురు,9 మంది బాలికలు మొత్తం 68 మంది బాలబాలికలు సంరక్షణ
- కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర వెల్లడి



**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్) ఆగస్టు 01:**
కామారెడ్డి జిల్లా ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లాలో 68 మంది బాలలను గుర్తించడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 68 మందిలో 30 మంది బాల కార్మికులు ఉండగా 38 మంది బడిబయటి పిల్లలు ఉన్నారని, ఇందులో 59 మంది బాలురు,9 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం ఏడాదిలో రెండుసార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించిందని ఎస్పీ పేర్కొన్నారు. దీంట్లో భాగంగా తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఈ ఏడాది జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ లేబర్,ఎడ్యుకేషన్,చైల్డ్ ప్రొటెక్షన్, రెవెన్యూ, హెల్త్,వివిధ శాఖల అధికారులతో జిల్లాలో టీంలుగా ఏర్పాడ్డామన్నారు. ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 68 మంది బాలబాలికలను గుర్తించి సీడబ్ల్యూసీ ముందు వారిని హాజరుపర్చామని వివరించారు. తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి పిల్లలను అప్పగించినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.18 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 8 కేసులు నమోదు చేశామన్నారు. తరచూ బాలలతో పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సైబర్ వారియర్స్‌కి సైబర్ క్రైమ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం

- సైబర్ వారియర్స్ అందరికీ టి షర్ట్ పంపిణీ
- అవగాహన, అప్రమతతే ముఖ్యం
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు




**మెదక్ జిల్లా, ఆగస్ట్ 01, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
ఈ సందర్భంగా సైబర్ వారియర్స్ ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపిఎస్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరం. అందుకే మెదక్ జిల్లా పరిధిలో సైబర్ క్రైమ్ నియంత్రణపై సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు నిరోధించేందుకు ప్రతి పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలి. ( ఎ˘ తి కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు తక్షణ న్యాయం జరిగేటట్లు చూడాలి. సైబర్ నేరాలపై సమగ్ర అవగాహనతోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవచ్చు. అందుకే పోలీస్ సిబ్బంది నిరంతరం నూతనమైన జ్ఞానం నేర్చుకోవాలి. సైబర్ సెల్‌ను బలోపేతం చేయాలి. ( ఎ˘ తి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణులుగా ఏర్పడాలి. ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. 1930 మరియు %ష్ట్రజూం://షషష.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ% నెంబర్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయాలి.మెదక్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించేటటువంటి సైబర్ వారియర్స్ అందరికీ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ వారి " టీ షర్ట్స్ " అందివ్వడం జరిగింది. పోలీసు స్టేషన్లో సైబర్ వారియర్స్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని. అవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే గోల్డెన్ అవర్లో సంప్రధించినట్లు అయితే డబ్బును తిరిగి తెచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంధని అన్నారు. నూతన పద్ధతులతో సైబర్ నేరగాళ్ళు ప్రజాలకు ఆశ చూపి మోసలకు పలు పడుతున్నరని కాబ్బట్టి ప్రజలు పూర్తి అవగాహనతో, అప్రమత్తంగా ఉండాలన్నారు.

# ఫ్రై డే డ్రై డే కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 01:(యాదాద్రి భువనగిరి ప్రతినిధి)**

ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు డెంగ్యూ దోమల వృద్ధికి అనుకూలంగా మారాయి. ఈ నేపథ్యంలో, గృహాలు, కార్యాలయాల పరిసరాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగించి, దోమల సంతానోత్పత్తిని అరికట్టాలని ప్రజలను ఆరోగ్య శాఖ కోరింది.డెంగ్యూ దోమలు పగటిపూట కూడా కుట్టే అవకాశం ఉన్నందున, కిటికీలు, తలుపులకు దోమ తెరలు అమర్చుకోవాలని, పడకలు, ఉయ్యాలలకు కూడా దోమల వలలు ఉపయోగించాలని సూచించారు. దోమల నివారణ మందులను వాడాలని, ఇంటి పరిసరాల్లోని మురుగునీటి కాలువల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని అధికారులు తెలిపారు.నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకు.గ్యాస్ట్రో ఎంటెరిటిస్, కామెర్లు, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల కేసులు కూడా పెరుగుతున్నందున, ప్రజలు మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని ఆరోగ్య శాఖ ఆదేశించింది. భోజనానికి ముందు, తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినడం పూర్తిగా మానుకోవాలని సూచించింది.గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తత. వైరల్ ఫీవర్లు, ఇన్ఫ్లుయెంజా వంటి గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని

వైద్యనిపుణులు సూచిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నవారితో కరచాలనం చేయకుండా ఉండటం, చేతి శానిటైజర్లను ఉపయోగించడం, తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు రుమాలు ఉపయోగించడం వంటి ప్రాథమిక దగ్గు నియమాలను పాటించాలి కౌన్సిలర్ పంగ రెక్క స్వామి చెబుతున్నారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,
వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.ప్రతి వారం 'శుక్రవారం డ్రై డే' ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి మాజీ కౌన్సిలర్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, అంగన్వాడీ టీచర్ నాగమణి, కోఫ్షన్ సబితాగోపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత, గొర్రెంకల లక్ష్మి, హామీద్ జవాన్, నర్సింగరావు, సత్యనారాయణ, వార్డు ఆఫీసర్ సబితా తేజశ్రీ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో తాత్సారం తగదు



- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- నవీపేట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి

**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01**
: నిజామాబాద్ జిల్లా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన నవీపేట్ మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్, ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను, వెటర్నరీ సెంటర్, తహసిల్ ఆఫీసు తదితర కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా తహసిల్దార్,ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు. ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,ఎంత మందికి నోటీసులు ఇచ్చారు. క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశించిన రీతిలో దరఖాస్తుల పరిష్కారం జరగడం లేదని ఈ సందర్భంగా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెబుతున్నప్పటికీ,ఆర్జీల పరిష్కారంలో జాప్యం ఎందుకు జరుగుతోందని నిలదీశారు. రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అంతకుముందు సీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్,ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్,ఆయుష్ విభాగం,ప్రసూతి గది,ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు,విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. సీ.హెచ్.సీ పనితీరు, నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఔషదాల గురించి ఆరా తీశారు. సీ.హెచ్.సీ ద్వారా రౌండ్ ది క్లాక్ సేవలు అందించాలని, సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెంచాలని, అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా నిర్వహించే పరీక్షలను నూటికి నూరు శాతం జరిగేలా పర్యవేక్షణ జరపాలని వైద్యాదికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.నవీపేట, దర్యాపూర్ లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి,మద్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు.మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉండాలని,పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. దర్యాపూర్ స్కూల్ ఆవరణలో నిరుపయోగంగా శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేయించాలని, ప్రహరీ గోడ, బాలికల టాయిలెట్స్ మరమ్మతులు తదితర మౌలిక సదుపాయాల కోసం అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని హెచ్.ఎంకు సూచించారు.బడికి ఆనుకుని నివాసాలు కలిగి ఉన్న పలువురు స్థానికులు పాఠశాల వెనుక భాగంలోని ఆవరణలో చెత్తాచెదారం, వ్యర్థాలు వేస్తున్నారని గమనించిన కలెక్టర్, పంచాయతీ కార్యదర్శిని పిలిపించుకుని బడి ఆవరణను శుభ్రం చేయించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్కడినుండి కలెక్టర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను, ఇతర ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను సందర్శించి, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కోసం వచ్చిన రైతులను పలుకరించి, అవసరాలకు సరిపడా ఎరువులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. క్రయవిక్రయాల వివిరాలు ఈ-పాస్ వివరాలతో సరిపోల్చి చూశారు. ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని అధికారులు తెలిపారు. ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాల వద్ద ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అనంతరం పశు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ వంటి సేవలు అందిస్తున్నారా, సబ్సిడీపై పశు గ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు.ఈ కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకట రమణ, ఏ.ఓ నవీన్, వెటర్నరీ డాక్టర్ బి.నరేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రావు, ఫర్హాతున్నీసా తదితరులు ఉన్నారు.



# గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం





- పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్
- గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు
- నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం
- ఉచిత వ్యాధి నివారణ టీకాల ను గొర్రెల కాపరులు వినియోగించుకోవాలి

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01, సంగారెడ్డి ప్రతినిధి:
ముందస్తు చర్యలే గొర్రెల ప్రాణాలను కాపాడుతాయని వ్యాధుల నివారణకి టీకాలు ప్రధాన సాధనమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...
గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెల లో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు.

ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారు. గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో మహిళా బ్లూ కోల్ట్ విధులు ప్రారంభించారు ఎస్పీ రాజేష్ చంద్ర



**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01**
: కామారెడ్డి జిల్లాలో మహిళా బ్లూ కోల్ట్ విధులు ప్రారంభించినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.బ్లూ కోల్ట్ విధులను శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లూ కోల్ట్ విధులు నిర్వర్తించే మహిళా పోలీసులు స్వీయ రక్షణ పాటించాలని సూచించారు.హెల్మెట్ ధరించి వాహనాన్ని జాగ్రత్తగా నడుపుతూ నేర నియంత్రణకు, 100 కాల్కు తక్షణం స్పందించాలన్నారు. మహిళా పోలీసులతో కూడిన బ్లూ కోల్ట్ విధులను కామారెడ్డి, దేవునిపల్లి, భిక్కనూరు, బాన్సువాడ, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ల లో అమలు చేస్తున్నామన్నారు. వారి విధులను శుక్రవారం లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తరుణంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తొలుత కామారెడ్డి జిల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి,ఏఎస్పీ చైతన్య రెడ్డి,కామారెడ్డి, సదాశివనగర్, ఇన్ స్పెక్టర్లు నవీన్, కృష్ణ, సంతోష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జి ప్లస్ త్రీ మోడల్ ఇండ్ల నిర్మాణానికి స్థలసేకరణ పనులు వేగవంతం చేయాలి

- పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.
- టు బిహెచ్కె స్వాధీనం చేసుకోలేనివారికి మరోసారి నోటీసులు.



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్ట్ 01 (సంగారెడ్డి ప్రతినిధి):**
జిల్లాలో %+%ం3 మోడల్ గృహ నిర్మాణానికి భూదాన్ భూముల గుర్తింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలకు చెందిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, జిహెచ్ఎంసి అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయము లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలలో %+%ం3 మోడల్ గృహ నిర్మాణాల కోసం తాసిల్దార్ లు, తమ పరిధిలో భూదాన్ భూములను గుర్తించే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి, మున్సిపల్ పరిపాలనా పరిధిలో ఉన్న స్లమ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివాసిస్తున్న ప్రజలకు సురక్షితమైన 2%దీఎఖ% గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 5956 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలోని పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో 2%దీఎఖ% గృహాల కోసం ఇప్పటికే 592 మందికి గృహాలు లబ్ధిదారులకు కేటాయించబడినప్పటికీ, కొన్ని కారణాల వల్లన మంజూరు అయిన ఇండ్లను వారు స్వాధీన పరుచుకోలేకపోయిన నేపథ్యంలో వారికి మరోసారి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక, గృహాలను ఇప్పటికీరంతో టూ బిహెచ్కె గృహ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 2%దీఎఖ% గృహ సముదాయాల నిర్వహణ బాధ్యత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (%=ఔా%) లకు ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆ సంఘాలను ఏర్పాటు చేయాలనీ జిల్లా సహకార శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి చలపతి రావు, పటాన్చెరువు నియోజకవర్గ తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, జి హెచ్ ఏం సి అధికారులు జిహెచ్ఎంసి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసీపీ రాజా వెంకటరెడ్డి

**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01**
: నిజామాబాద్ జిల్లా నగర శివారులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసీపీ రాజా వెంకటరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు రూరల్ ఎస్.హెచ్.వో ఆరిఫ్,స్థానికుల సహకారంతో ఖానాపూర్ ఎక్స్ రోడ్ తోపాటు ఖాజా హొటల్ ఎక్స్ రోడ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ మేరకు ఏసీపీ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సౌత్ సీఐ సురేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

- జిల్లా అధికారులతో సమీక్షలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01**

: నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్ లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఒక్కో మండలం వారీగా చర్చిస్తూ,అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు,రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు,ఆయిల్ పాం సాగు,ఎరువుల పంపిణీ, వన మహోత్సవం,భూ భారతి దరఖాస్తుల పరిష్కారం,ఆహార భద్రత కార్డులు,గ్రామీణ అభివృద్ధి,నీటి పారుదల,తాగునీటి సరఫరా,ఖరీఫ్ సాగు,పంచాయతీరాజ్,మహిళా శిశు సంక్షేమం,విద్యుత్ సరఫరా,రోడ్లు–భవనాలు,విద్య,వైద్యం,భారీ వర్షాలు కురిసిన సమయాలలో చేపట్టాల్సిన చర్యలు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.పాఠశాలలు,రెసిడెన్షియల్ స్కూల్స్,హాస్టళ్ళు,అంగన్వాడి,ఆసుపత్రులు వంటి వాటికి సంబంధించిన అసంపూర్తి భవనాలను గుర్తించి,యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.చిన్నచిన్న కారణాల వల్ల పనులు పెండింగ్ లో ఉండకూడదని,ఒక్కో శాఖ వారీగా మండల స్పెషల్ ఆఫీసర్ లు దృష్టిని కేంద్రీకరిస్తే,అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ప్రభుత్వ బడులలో ఇంకనూ అవసరమైన తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను గుర్తిస్తూ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదనలు సమర్పించేలా చూడాలన్నారు.మండల వనరుల కేంద్రం భవనాల నిర్మాణాల కోసం ఇప్పటికే స్థల కేటాయింపులు పూర్తయిన చోట పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రాధాన్యత కలిగిన



పనులను వేగవంతంగా జరిపించాలని,అదే సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్తాయిలో పరిశీలిస్తూ,నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం పనులను ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు.ఒకవేళ ఎవరైనా ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపకపోతే,అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకోవాలని,వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఆ ఇళ్ళను కేటాయించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తున్న దృష్ట్యా లబ్దిదారులు అందరూ త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి,సకాలంలో పూర్తి చేసేలా క్షేత్రస్థాయి సిబ్బందిచే నిరంతర పర్యవేక్షణ చేయించాలని అన్నారు.ఆయా నియోజకవర్గాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించాలని అన్నారు.పదిహేను రోజులలో రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని గడువు విధించారు.కాగా,అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ హితవు పలికారు.నిర్దేశిత లక్ష్యానికి మించి జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా వారిని చైతన్యపర్చాలన్నారు.ఆయిల్ పామ్ సాగు ద్వారా చేకూరే ప్రయోజనాలను,ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు,గిట్టుబాటు ధర తదితర విషయాలను వివరిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని,నిర్ణీత లక్ష్యానికి మించి రైతులు ఈ పంట సాగు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు.ఇదిలాఉండగా,జిల్లాలో వానాకాలం పంట సాగుకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.అయితే అన్ని ప్రాంతాలలో యూరియా,ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.అన్ని విక్రయ కేంద్రాలు,గోడౌన్ ల వద్ద ఎరువుల నిల్వల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు.ఎక్కడ కూడా ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు.ఎక్కడైనా ఎరువులను దారి మళ్లిస్తే రైతులు,ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా సూచించాలని అన్నారు.పట్టణాలు,గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు.మంచినీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని,పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.నీటిపారుదల,పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ఆధ్వర్యంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను,సత్వరమే పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అయినందున,కొత్త కార్డుల కోసం, సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన పూర్తి చేయాలని సూచించారు.వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలని అన్నారు.సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ - ఎక్స్.ఐ వివరములు వెల్లడించిన పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

- నిజామాబాద్ డివిజన్ పరిధిలో 15 ఎఫ్.ఐ.ఆర్ లు
- ఆర్మూర్ డివిజన్ పరిధిలో 12 ఎఫ్.ఐ.ఆర్ లు
- బోధన్ డివిజన్ పరిధిలో 9 ఎఫ్.ఐ.ఆర్ లు మొత్తం 36 ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగింది.
- మూడు సబ్ డివిజన్ పరిధిలోని గుర్తించిన బాలల వివరాల సంఖ్య మొత్తం :

**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01**



: నిజామాబాద్ జిల్లా కార్యక్రమం తేది :01-07-2025 నుండి తేది: 31-07-2025 వరకు కొనసాగిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ఈ ఆపరేషన్ ముస్కాన్ ముఖ్య ఉద్దేశ్యం 18 సం?రాలలోపు తప్పిపోయిన,వదిలివేయబడిన,కార్మికులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి,వారితో పనిచేయించిని యాజమానిపై కేసు నమోదు చేయడం కాని లేదా వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ చేసి అప్పగించడం కాని,తల్లి దండ్రులు లేని వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటి (సి.డబ్ల్యూ.సి) వారికి అప్పజెప్పడం జరుగుతుంది.అలాగే తల్లిదండ్రులు ఉన్న పిల్లల్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటి ముందు హజరుపరిచి,వారి ఆదేశాల మేరకు వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుంది.ఈ ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్.ఐ లో నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో గల నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్లలో మొత్తం 154 మంది (148 మంది మగపిల్లలు మరియు 6 మంది ఆడపిల్లలు) పిల్లలను రెస్క్యూ చేయడం



జరిగింది.అలాగే కమీషనరేటు పరిదిలో నిజామాబాద్ డివిజన్ పరిధిలో 15 ఎఫ్.ఐ.ఆర్ లు.ఆర్మూర్ డివిజన్ పరిధిలో 12 ఎఫ్.ఐ.ఆర్ లు.బోధన్ డివిజన్ పరిధిలో 9 ఎఫ్.ఐ.ఆర్ లు మొత్తం 36 ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగింది.అలాగే తప్పిపోయిన పిల్లల వివరాలను "దర్పన్ యాప్ లో " నమోదు చేసి వారి అడ్రస్ లను గుర్తించడానికి ప్రయత్నించడం

జరిగింది.ఈ ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్.ఐ లో పట్టుకున్న పిల్లల వివరాలు ఈ క్రింది విధంగా గలవు.సబ్ డివిజన్ వారిగా గుర్తించిన బాలల వివరాల సంఖ్య.

## మేము ఇందిరమ్మ ఇంటికి అర్హులము కాదా



**కొల్చారం, ఆగస్టు 01, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ప్రకటించింది. కానీ కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేము చెప్పిన వారికే ఇల్లు ఇప్పిస్తాం అంటూ ఒంటెద్దు పోకడ పోతున్నారు. గ్రామానికి చెందిన కన్నెబోయిన వినోద మాట్లాడుతూ మా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయినాడని తనకు ముగ్గురు పిల్లలు అని గత ఐదు సంవత్సరాల క్రితం ఇల్లు కూలిపోవడంతో బతుకుదెరువు కోసం హైదరాబాదు వెళ్లి కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇంకా ఎన్నేళ్లు పట్నం బతుకు బ్రతకగలం మాకు వ్యవసాయం ఆస్తిపాస్తులు ఏమీ లేవు ప్రభుత్వం పక్కా ఇల్లు ఇస్తుంది అంటే దరఖాస్తు పెట్టుకున్నాం ఇటీవల పంచాయతీ కార్యాలయంలో ప్రకటించిన జాబితాలో పేరు వచ్చింది. కానీ మాకు ఇల్లు రాకుండా అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీలోని కొంతమంది మాకు ఇల్లు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరు అని కోరారు.

## గాంధారి మండల కేంద్రంలో ఆర్డీవో పర్యటన

- అటవీ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటిన
- ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి



**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01**

: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలోని పలు గ్రామలలో ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి శుక్రవారం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా గండిపేట తాండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పనితీరును పర్యవేక్షించడం జరిగింది.గండివేట్ తాండ గ్రామంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.అటుపై హేమ్లా నాయక్ తండాలో ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించారు.అనంతరం మడుగుతాండాలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పర్యవేక్షించారు.మడుగుతాండ ప్రైమరీ స్కూల్ నందు అటవీ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హిమచందన,పంచాయతీ కార్యదర్శులు,ఫారెస్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వయసు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**నిజామాబాద్ ఉమ్మడి బ్యూరో ( హైదరాబాద్ పల్స్ న్యూస్ ) ఆగస్టు 01**

కామారెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు.ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్యవంతంగా ఉండేలా మరియు సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని ,అదేవిధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు,విద్యుత్ లైట్లు,ఫ్యాన్లు,ఫర్నిచర్ తదితర అన్ని సమకూర్చుకోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్ సూచించారు.మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది.స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని చూచించారు.ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్,జనరల్ సర్జన్( శస్త్ర చికిత్సా నిపుణులు), ఆర్థోపెడిక్ ( ఎముకల వైద్య నిపుణులు ),ఆప్తాల్మిక్ ( కంటి వైద్య నిపుణులు),ఈ.ఎన్. టి.(చెవి,ముక్కు గొంతు వైద్య నిపుణులు) గైనిక్ విభాగము ( స్త్రీ వైద్య నిపుణులు ) తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.మరియు చికిత్సలు అందించడం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్,అడిషనల్ డి.ఎం.ఈ.( పభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్ ,కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మరియు ఆర్.ఎం.ఓ.లు,వైద్యులు,నర్సింగ్ సూపరింటెండెంట్,నర్సింగ్ సిబ్బంది,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editors Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.